క్లుప్తంగా

తొందరగా కోలుకోవాలి



కోటేశ్వర్‌ను పరామర్శిస్తున్న 'సాక్షి' ఏడీవీటీ డైరెక్టర్ కేఆర్పీరెడ్డి

సుల్తానాబాద్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాక్షి దినపత్రిక కాల్వశ్రీరాంపూర్ రిపోర్టర్ కోటేశ్వర్‌ను సాక్షి ఏడీవీటీ డైరెక్టర్ కేఆర్‌పీరెడ్డి సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో సంబంధిత వైద్యులతో మెరుగైన చికిత్స తీసుకోవాలని సూచించారు. అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

'పథకాల అమలులో విఫలం'

రామగుండం: సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. అంతర్గాం మండలం పెద్దంపేటలో సోమవారం తెలంగాణకు కేసీఆర్ పాలన శ్రీరామరక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు కోల సంతోష్‌గౌడ్, ఆముల నారాయణ, కొలిపాక శరణ్య, బండారి ప్రవీణ్, ధర్మాజీ కృష్ణ, ధర్ని రాజేశ్, బండి మహేశ్‌గౌడ్, అర్శనపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

సుల్తానాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులు సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. స్థానిక ఆర్యవైశ్య భవనంలో సోమవారం జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు కూకట్ల నాగరాజు, కడారి అశోక్‌రావు, సాదరి మహేందర్ యాదవ్, గుర్రాల మల్లేశం, కామని రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి, కందుల శ్రీనివాస్, గుడ్ల వెంకటేశ్, కందునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం ఏర్పాట్లు

రామగుండం: ఆకెనపల్లి గ్రామంలో జూలై 7న మొహర్రం పండుగ పురస్కరించుకొని నిర్వహించే పీరీల ఏర్పాట్లకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్ సహకరించినట్లు కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.11వేలు మైనార్టీలకు ఇచ్చారన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ అన్నారు. మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ నిర్వహణ చేపట్టారు. మున్సిపల్ మేనేజర్ అలీమొద్దీన్, ప్రత్యేక అధికారులు తదితరులున్నారు.

ఉత్తమ సేవకు పురస్కారం

పెద్దపల్లిరూరల్: లయన్స్ క్లబ్ విజన్‌కేర్ ద్వారా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న వ్యవస్థాపకుడు దత్తాగౌడ్‌కు ఇంటర్నేషనల్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు ప్రశంసా పురస్కారాన్ని మంచిర్యాలలో జరిగిన కార్యక్రమంలో అందించారు. గతేడాదిలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన 2,258 మంది పేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారని పేర్కొన్నారు.

గోదావరిఖనిటౌన్: లయనిస్టిక్ 2024–25 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి సభ్యులు అవార్డులు అందుకున్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్, న్యూ క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్‌పర్సన్ అవార్డులను నార్ల ప్రసాద్ అందుకున్నారు. ఫస్ట్ బెస్ట్ ట్రెసరర్‌గా కోదాటి ప్రవీణ్, థార్డ్ బెస్ట్ సెక్రటరీగా మామిడిపెల్లి శ్రీధర్, బెస్ట్ జోన్ చైర్‌పర్సన్‌గా గుంట వినోద్ అవార్డులు అందుకున్నారు.

క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అధ్యక్షుడిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సానా రామకృష్ణరెడ్డి అన్నారు. జూలపల్లి ఆదర్శనగర్‌లోని సానా గార్డెన్‌లో సోమవారం కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి వాలేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. జోనల్ చైర్‌పర్సన్ సునీత, క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, సభ్యులు కోలేటి మారుతి, ఇనగంటి భాస్కర్‌రావు, బోనాల వెంకటస్వామి, జబ్బార్‌ఖాన్, బండ సాయి, కోలేటి శేఖర్, బొజ్జ సాగర్, అనవేన లక్ష్మీరాజం, మచ్చగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ముత్తారం: ఎంపీవో గోవర్ధన్, శాలగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు భారతి ప్రభాకర్ విరమణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని డీపీవో వీర బుచ్చయ్య అన్నారు. శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో సురేశ్, ఎంఈవో హరిప్రసాద్, డీఎల్‌పీవో సతీశ్, ప్రధానోపాధ్యాయులు సువాసిని రాంబాబు పాల్గొన్నారు.

జూలపల్లి: వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఆట్ల అక్షిత ఉత్తమ మార్కులు సాధించగా.. బీజేపీ యువ నాయకుడు ఎర్రోల్ల శ్రీకాంత్ అభినందించారు.



వారాహిదేవి అవతారంలో అమ్మవారు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని సాంబశివ ఆలయంలో శ్రీవారాహి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సోమవారం శ్రీధూమ్ర వారాహిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రాజేశ్వరాలయంలో రుద్రాభిషేకం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం అర్చకుడు ఉద్దండ నవీన్ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పుల మహేశ్, పోట్టాల మల్లేశం, వెంకటరమణ, శ్రీనివాస్, వజ్రారెడ్డి తదితరులున్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలి

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని పెట్టుబడిదారుల చేతిలో పెట్టేందుకు వీలుగా లేబర్‌కోడ్‌లను సవరిస్తోందని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నలువాలస్వామి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం కావాలని ఉద్యోగులను కోరారు. కార్మికుల హక్కులను హరించేందుకు కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. నాయకులు వాగునాయక్, భిక్షపతి, దేవేందర్, రవీందర్, మట్ల నాయక్, బాబుగౌడ్, సాయికృష్ణ, రమేశ్, నాగరాజు, శ్రవణ్, రాజయ్య, సుధాకర్, కృపాకర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదావరిఖని: ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సీతారామయ్య, రాజారెడ్డి, నర్సింహారెడ్డి, రాంమూర్తి, కె.విశ్వనాథ్ కోరారు. సోమవారం భాస్కర్‌రావు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు కె.స్వామి, పి.ధర్మపురి, మెండె శ్రీనివాస్, పర్లపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



రామగుండం: నోటీసు అందజేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

రామగుండం: అంతర్గాం మండల పరిధి కుందనపల్లిలోని హెచ్‌పీసీఎల్, ఐవోసీఎల్ ఇంధన డిపో మేనేజర్లకు సోమవారం సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఉపాధ్యక్షుడు భిక్షపతి సమ్మె నోటీసు అందజేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులకు వెసులుబాటు కల్పించాలని కోరారు.

కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు

ఎలిగేడు: గ్రామాల్లో కులం, మతం తేడా లేకుండా ప్రజలందరూ సామరస్య వాతావరణంలో జీవించాలని, ఎక్కడైనా కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ యాకన్న అన్నారు. సోమవారం బుర్హాన్‌మియాపేటలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో భాస్కర్ రావు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అంజయ్య, ఎలిగేడు ఏఎస్సై రామచంద్రం, ఆర్ఐ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, ఎస్సీకాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: తెలుకుంటలో పౌర హక్కుల దినోత్సవాన్ని గిర్దావర్ మల్లికార్జున్ నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ భవనం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి సతీశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



బుర్హాన్‌మియాపేటలో పాల్గొన్న అధికారులు

రామగిరి: పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస అన్నారు. పన్నూర్ గ్రామ పంచాయతీ వకీల్‌పల్లి ప్లాట్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. గిర్దావర్ మహేశ్, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, హెడ్ కానిస్టేబుల్ చేరాలు, అంబేడ్కర్ సంఘం జిల్లా కార్యదర్శి బూడిద సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

విరమణ అనివార్యం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో విధులు నిర్వహించి విరమణ పొందుతున్న ఉద్యోగులతో ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సామంత మొక్కలు నాటించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని పార్కులో సోమవారం జరిగిన కార్యక్రమంలో విరమణ పొందుతున్న సీహెచ్ పద్మ, కమలాకర్‌రావు, బండారి కనకయ్య, కె.శ్రీనివాస్, శేఖర్, ప్రభాకర్‌రావు, ముజీబ్, శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. విరమణ అనేది అనివార్యమని, ప్రతీ ఒక్కరు విరమణ పొందుతారన్నారు. కాకతీయ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో శాలువాలు కప్పి జ్ఞాపికలను అందించారు. దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సామంత, ఉద్యోగ గుర్తింపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, పలు యూనియన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరని గోదావరిఖని ఆర్టీసీ డీఎం నాగభూషణం అన్నారు. గోదావరిఖని ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా సేవలందించి విరమణ పొందిన కేతిరెడ్డి బాల్‌రెడ్డికి డీఎంతోపాటు కార్మిక సంఘం నేతలు వీడ్కోలు పలికారు. మెకానికల్ ఇంజినీర్ సంధ్యారాణి, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ గీతాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేసిన కాలంలో అందించిన సేవలతోనే గుర్తింపు ఉంటుందని ఇన్‌చార్జి డీపీఆర్‌వో జగన్ అన్నారు. డీపీఆర్‌వో ఆఫీసులో టైపిస్టుగా పని చేసి సోమవారం విరమణ పొందిన మసూద్‌ను సత్కరించారు.

మదునమ్మ సేవలు మరిచిపోలేనివి

ఓదెల: లస్కర్ మదునమ్మ సేవలు మరిచిపోలేనివని ఎస్సారెస్పీ డీఈఈ భాస్కర్ అన్నారు. సోమవారం ఎస్సారెస్పీ కార్యాలయంలో విరమణ పొందిన లస్కర్ మదునమ్మను సన్మానించారు. ఏఈఈలు, జేఈఈ, సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి: ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరని మండల విద్యాధికారి కొంరయ్య అన్నారు. సోమవారం కల్వచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తూము శోభన్‌రావు విరమణ కార్యక్రమంలో సన్మానించారు. మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దాత కుటుంబానికి అభినందన పత్రం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీకి చెందిన బంక సర్వేశం అనే రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి సంస్మరణ సభ నిర్వహించారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీరావు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అభినందన పత్రం అందజేశారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరణిస్తూ.. ముగ్గురికి ప్రాణం పోసి..

కోల్‌సిటీ: బ్రెయిన్ డెడ్ అయిన గోదావరిఖనికి చెందిన టైలర్(దర్జీ) అవయవాలను కుటుంబ సభ్యులు దానం చేసి ముగ్గురికి ప్రాణ దానం చేశారు. జీవన్‌ధాన్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ భూషణ్‌రాజు, అవయవ దాత కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. గోదావరిఖనిలోని జవహర్‌నగర్‌లో నివాసముంటున్న తుమ్మ రామకృష్ణ(56) దర్జీగా పని చేస్తున్నాడు. రామకృష్ణకు భార్య నిర్మల, కూతురు ప్రవళిక, కుమారుడు ప్రణయ్ ఉన్నారు.



అభినందన పత్రం అందిస్తున్న వైవీరావు, ఫౌండేషన్ ప్రతినిధులు

ఈనెల 26న ఇంట్లో అకస్మాత్తుగా తల తిరిగి ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఈనెల 29న బ్రెయిన్ డెడ్ అయ్యాడు. రామకృష్ణ అవయవాలను దానం చేస్తే పలువురికి పునర్జన్మ కల్పించొచ్చని జీవన్‌ధాన్ కోఆర్డినేటర్లు, ఆస్పత్రి అధికారులు మృతుడి భార్య నిర్మలకు కౌన్సిలింగ్ చేశారు. భార్యతోపాటు కూతురు, కొడుకు అంగీకారం తెలిపారు. రామకృష్ణ నుంచి తొలగించిన కాలెయాన్ని ఒకరికి, మూత్రపిండాలను ఇద్దరికి దానం చేసి ముగ్గురికి ప్రాణ దానం చేశారు. అంత్యక్రియలను జమ్మికుంట సమీపంలోని గుంపుల గ్రామంలో నిర్వహించారు.

హరీశ్‌రెడ్డికి ఘన స్వాగతం

గోదావరిఖని: బీహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్‌ఎస్ పార్టీ ఎన్‌ఆర్‌ఐ నాయకుడు వ్యాళ్ల హరీశ్‌రెడ్డికి శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు వెళ్లారు.

ఫిర్యాదు చేసినా పట్టని అధికారులు

గోదావరిఖనిటౌన్: ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పాఠశాలలు నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ విన్నవించినా మండల, జిల్లా విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

అనుమతి లేని ఆసుపత్రులను మూసెయ్యాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ఆయుర్వేదిక్ క్లినిక్‌లపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ వేణును కలిసి వినతిపత్రం అందించారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

కాల్వశ్రీరాంపూర్: సోమవారం గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జమ్మికుంట నుంచి గోదావరిఖనికి వెళ్తూ మీర్జంపేట శివారులో కేజీవీల్స్ బురదతో అదుపు తప్పింది. డ్రైవర్ చాకచక్యంతో బ్రేక్ వేయడంతో కుదుపునకు గురై ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. గ్రామస్తులు మట్టిని తొలగించడంతో బస్సు గోదావరిఖని డిపోకు వెళ్లిపోయింది.

పారతో కొట్టిన కేసులో ఒకరికి జైలు

ఎలిగేడు: వ్యక్తిని పారతో కొట్టిన కేసులో ఒకరికి 6 నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయస్థానంలో తీర్పు వెలువడినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. నారాయణపల్లి(కట్టకిందిపల్లి) గ్రామానికి చెందిన చింతిరెడ్డి రమణారెడ్డి, కొత్తిరెడ్డి రాజిరెడ్డి మధ్య పాత ఇంటి హద్దుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. కొత్తిరెడ్డి రాజిరెడ్డి, అతడి కొడుకు మహేందర్‌రెడ్డి 8 జూన్ 2016న ఉదయం 10.30 గంటల సమయంలో పారతో చింతిరెడ్డి రమణారెడ్డిని తలపై కొట్టారు. రమణారెడ్డి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు అప్పటి జూలపల్లి ఎస్సై రఫీక్‌ఖాన్ విచారణ చేసి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ సుల్తానాబాద్‌లో చార్జిషీట్ దాఖలు చేశారు. సుల్తానాబాద్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరగగా.. ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం జడ్జి డి.గణేశ్ కొత్తిరెడ్డి రాజిరెడ్డికి 6 నెలల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

బ్యాగ్ అప్పగింత

సుల్తానాబాద్‌రూరల్: బస్సులో మర్చిపోయిన బంగారంతో ఉన్న బ్యాగును బాధిత మహిళకు అందించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. టేకుమట్ల మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ముంజాల సాధన తన భర్త కుమారస్వామితో కలిసి సోమవారం ఉదయం గోదావరిఖనిలో బస్సెక్కి జమ్మికుంటకు వెళ్లేందుకు సుల్తానాబాద్ బస్టాండులో బ్యాగు మర్చిపోయి దిగారు. రెండు తులాల బంగారం, నగదు రూ.36,000 ఉన్న బ్యాగును మర్చిపోయినట్లు గ్రహించిన దంపతులిద్దరూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏఎస్సై కొంరయ్య కరీంనగర్ ఆర్టీసీ కంట్రోల్ రూంకు సమాచారమిచ్చారు. వెంటనే ఆర్టీసీ అధికారులు బస్సులో బ్యాగు కోసం వెతకగా లభించింది. బాధితురాలికి బ్యాగును అప్పగించారు.

భరణం చెల్లించాలని నిరసన

జ్యోతినగర్: తన భర్త తనకు భరణం చెల్లిస్తానని పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకొని చెల్లించకపోవడంతో ఓ వివాహిత భర్త ఇంటి ఎదుట బైఠాయించింది. హైదరాబాద్‌కు చెందిన యువతికి ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన వ్యక్తితో కొద్ది సంవత్సరాల క్రితం వివాహమైంది. పలు కారణాలతో విడిపోదామని నిర్ణయించుకున్నారు. పెద్దల సమక్షంలో భరణం చెల్లించేందుకు భర్త, అతడి కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపి ఒప్పందం చేసుకున్నారు. 4 నెలలు కావస్తున్నా చెల్లించక పోవడంతో భర్త ఇంటి ఎదుట బైఠాయించింది.

బైక్ అదుపు తప్పి ముగ్గురికి గాయాలు

పాలకుర్తి: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. ఈసాలతక్కళ్లపల్లి గ్రామానికి చెందిన కొడారి రమేశ్ తన ద్విచక్ర వాహనంపై భార్య, కుమారుడితో కలిసి బసంత్‌నగర్ వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యంలో పాలకుర్తి ఎల్లమ్మ గుడి సమీపంలో రహదారిపై గుంత కారణంగా అదుపు తప్పి కింద పడ్డారు. గాయాలవడంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

బీజేపీ జెండాల తొలగింపు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామంలో ఈనెల 28న గ్రామ నడిబొడ్డున బీజేపీ పతాకావిష్కరణ చేసి కార్యక్రమాల నిర్వహణ ప్రారంభించారు. మరుసటి రోజు కొంత మంది పార్టీ పతాకాన్ని తొలగించారని సోమవారం గోలివాడ గ్రామ ఇన్‌చార్జి బాలసాని సత్యంగౌడ్ అంతర్గాం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ తెలిపారు.

మెహందీ వేడుకలు

పెద్దపల్లిరూరల్: శాంతినగర్‌లో సోమవారం మహిళలు మెహందీ వేడుకలు జరుపుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళలంతా ఒక్కచోట చేరి వేడుకల్లో పాలుపంచుకున్నారు.

పోలీసుల అదుపులో నాయకులు

కాల్వశ్రీరాంపూర్: యాదవుల ఆత్మగౌరవ సభలో పాల్గొనేందుకు హైదరాబాద్ తరలివెళ్తున్న యాదవ సంఘం నాయకులను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యాదవ సంఘం నాయకులు కూకట్ల నవీన్‌యాదవ్ మాట్లాడారు. భిక్షపతి, రవి తదితరులున్నారు.

కురిసిన వర్షం.. రైతుల్లో ఉత్సాహం

ఓదెల: మండలంలో వర్షం పడడంతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. సోమవారం సాయంత్రం మండలంలోని 22 గ్రామాల్లో మోస్తారుగా వర్షం కురవడంతో రైతులు సంబరపడ్డారు. పత్తి పంట సాగు చేసిన రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సందర్భంగా కురవడంతో విత్తనాలు మొలకెత్తుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



జూలపల్లి: గ్రామీణ యువతను క్రీడల్లో మెరికలుగా తీర్చిదిద్దేందుకు, శారీరక ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ నిధులతో గ్రామాల్లో ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వడ్కాపూర్‌లో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయగా.. వారం క్రితం బోర్డును ధ్వంసం చేసి పక్కన పడేశారు. మరోచోటైనా క్రీడా ప్రాంగణానికి స్థలం వెతికి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

విధి నిర్వహణలో బదిలీలు సహజం

రామగిరి: విధి నిర్వహణలో ప్రతీ ఉద్యోగికి బదిలీలు సహజమని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ ఏజీఎంగా విధులు నిర్వహిస్తూ కార్పొరేట్ కార్యాలయం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాధిపతిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న పోకూరి శ్రీనివాసులును వివిధ విభాగాధిపతులు, అధికారులతో కలిసి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల ఫైనాన్స్ ఏజీఎంగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది కార్పొరేట్ కార్యాలయం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాధిపతిగా బదిలీపై వెళ్తున్న పి.శ్రీనివాసులును సోమవారం ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు సన్మానించి అభినందనలు తెలిపారు. ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రావుకు నివాళి

గోదావరిఖని: ఏఐటీయూసీ మాజీ నేత మాదిరెడ్డి భాస్కర్‌రావు వర్ధంతిని సోమవారం నిర్వహించారు. స్థానిక జీఎం ఆఫీస్ చౌరస్తా వద్ద గల భాస్కర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి పథకం అమలు చేయాలి

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేసేలా చూడాలని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. సోమవారం స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, ఆసరి మహేశ్, గుత్తికొండ గోపాల్, జంగాపల్లి మల్లేశ్, పెద్దపల్లి శశికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 గనిలో కార్మికులు, మహిళ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరారు. సోమవారం పిట్ సెక్రటరీ వేముల రవిశంకర్, నాయకులతో కలిసి పీవో వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. దేవ శ్రీనివాస్, చిప్ప సురేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలి

రామగిరి: యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. సోమవారం ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–2 ఎస్అండ్‌డీ విభాగం బీఈఎంఎల్ కంపెనీకి చెందిన 4కోట్ల91లక్షల విలువైన 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్ని ప్రారంభించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి సీహెచ్ వెంకటరమణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్‌బాబు, ప్రాజెక్టు ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, బీఈఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

రామగిరి: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు నరేంద్ర సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో పర్యావరణంపై సందేశాన్ని వివరిస్తూ పర్యావరణ అధికారి రాజారెడ్డి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం ప్రతినిధులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, టి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అగ్రగామిగా ఆర్జీ–2 ఏరియా

గోదావరిఖని: వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఆర్జీ–2 ఏరియా అగ్రగామిగా నిలిచిందని జీఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఓటూ జీఎం రాముడు, ప్రాజెక్టు అధికారి ఉదయ్‌హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

అలవెన్సుల చర్చలు సఫలం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ చెల్లించాల్సిన అలవెన్సుల చెల్లింపునకు కేంద్ర కార్మిక శాఖ అధికారి యూసుఫ్ సమక్షంలో చర్చలు సఫలమైనట్లు జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ తెలిపారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని కేంద్ర కార్మిక శాఖ కార్యాలయంలో యూసుఫ్ సమక్షంలో ఎన్టీపీసీ అధికారులు, బీహెచ్‌ఈఎల్, కునమ్నేని టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్(కేటీపీఎల్) కంపెనీ అధికారులు, ఐఎఫ్‌టీయూ యూనియన్ నాయకులతో చర్చల అనంతరం మాట్లాడారు. తొలగించిన 84 మంది కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవడంతోపాటు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెల్లింపులను సైతం చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని అన్నారు. ఏఎల్‌సీ సమక్షంలో ఒప్పంద పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఎన్టీపీసీ అధికారులు దీపక్ పాఠక్, అజయ్ మిశ్రా, బీహెచ్‌ఈఎల్, కేటీపీఎల్ అధికారులు, కార్మిక సంఘం నాయకులు సాధిక్, శ్రీనివాస్, బుచ్చయ్య, రమేశ్, శివాజి, సురేశ్, కార్మికులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రం అందుకుంటున్న శంకర్

ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి

రామగుండం: విద్యుత్ సంస్థల్లోని ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్యాలపల్లి సబ్ స్టేషన్ ప్రాంగణంలో సోమవారం ఆందోళన చేపట్టారు. టీవీఏసీ జేఏసీ జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ మాట్లాడుతూ.. సంస్థలోని 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలనే డిమాండ్‌తో ఈనెల 9న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం

గోదావరిఖనిటౌన్: సప్తగిరికాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, వెంటనే మార్చాలని కోరుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ సోమవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కమిషనర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు.

బస్సు ఆగేలా చూడండి

యైటింక్లయిన్‌కాలనీ: ఇంద్రానగర్ ఏరియా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇంద్రానగర్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సు ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఇంద్రానగర్‌వాసులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు వినతిపత్రం అందజేశారు.